# నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్

## అకాడమిక్ విభాగము

### ట్యూటర్ మార్క్‌డ్ అస్పైన్‌మెంట్స్ (TMA)

**సమయం : 1 గంటలు** **మార్కులు : 20**

**సూచనలు :**

1. మీ కివ్వబడిన Self Learning Material నుండి ఒక్క TMA ను 20 మార్కులకు ఇవ్వనైనది. ఈ అసైన్‌మెంట్ (నియోజనం) లోని ప్రశ్నలు మీ వినియోగ సామర్థ్యం (Application) మరియు నైపుణ్యం (Skills) పై ఆధారపడియున్నవి.

2. ఇవ్వబడిన సూచనలననుసరించి TMA ను పూర్తి చేయాలి.

**I. లఘు ప్రశ్నలు (Short Questions)**

**సూచనలు :**

- ఈ విభాగంలో 1, 2 & 3 మూడు ప్రశ్నల లఘు సమాధానాలు వ్రాయవలసి ఉంటుంది.
- ప్రతి ప్రశ్నలో – 2 ప్రశ్నలు ఇవ్వబడినాయి. ప్రతి ప్రశ్న నుండి ఒక్కటి ఎంపిక చేసుకుని అంటే 6 ప్రశ్నల నుండి 3 ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
- ప్రశ్నకు 2 మార్కులు మొత్తం మార్కులు 1Q – 2, 2Q – 2, 3Q – 3 } **6 మార్కులు**

**(Q1)** "చదువని వాడ జ్ఞిండగుఁ
జదివిన సదనద్వి వేక చతురత కలుగుం" (19.05. ప్రహ్లాద చరిత్రము)

- ఈ పద్యం ద్వారా మీరు గ్రహించిన విషయమేమిటి.
- హిరణ్యకశ్యపుడు ప్రహ్లాదుని చదువించడం కోసం ఏం చేసాడు.
- ఈ రోజుల్లో పిల్లల చదువుకోసం తల్లిదండ్రులు ఏం చేస్తున్నారు? తెలపండి.

లేక

"భరత వర్షం బీను వజ్రాల ధనరాశి
తూకంబునకు పెచ్చు దూగువాడు" – అంటూ గాంధీజీని
గుర్రం జాషువా వర్ణించడంలో అంతర్ధామేమిటి? గాంధీజీ స్వాతంత్ర పోరాటాన్ని నడిపించిన విధానాన్ని మీ మాటల్లో తెల్పండి. (11.0 బాపూజీ)

**(Q2)** రాయడం ఎందుకు? రాతలోని ప్రయోజనాలు ఏమిటి? రాయడంలో తీసుకోవాల్సిన కొన్ని జాగ్రత్తలను తెలపండి. (2. రాయడం నేర్చుకుందాం).

లేక

"శాస్త్రపరిశోధనకు అన్వేషణ ఆధారం" – అనవచ్చు. ఎలా?
"ఈ అన్వేషణ క్రొత్త విషయాలను కనుగొనుటకు దారితీస్తుంది." ఉదాహరణతో వివరించండి.

(6. శాస్త్రదృష్టి)

**(Q3)** 'నవ్యతకు మారుపేరు దుర్గాబాయి" – ఎందుకు ఉన్నారో వివరించండి.

(13 దుర్గాబాయ్ దేశ్‌ముఖ్)

లేక

విల్లా! యిది కొండా! యని

తలడిపడి, ……. ఈ పద్యంలోని వ్యాకరణ అంశాలను రాయండి. ఏ సందర్భంలో కవయిత్రి మొల్ల ఈ పద్యాన్ని రచించిందో సన్నివేశాన్ని (చిత్రీకరించండి) రాయండి.

(16. సీతాస్వయంవరం)

**II. దీర్ఘ ప్రశ్నలు (Short Questions)**

- ఈ విభాగంలో 4Q, 5Q – రెండు దీర్ఘ సమాధానాలు కల్గిన ప్రశ్నలు ఇవ్వబడినాయి.
- ప్రతి ప్రశ్నకు రెండు ప్రశ్నలు ఇవ్వబడినాయి. వాటి నుండి ఎంపిక చేసుకుని మొత్తం రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
- ప్రశ్నకు 4 మార్కుల చొప్పున రెండు ప్రశ్నలకు (4+4) = 8 మార్కులు.
- అభ్యాసకులు 100 – 150 పదాలలో జవాబు రాయాలి.

**(Q4)** 'తెలుగు సాహిత్యంలో శతకాలకు ప్రత్యేకస్థానం ఉంది' – ఎందుకు? మీకు తెలిసిన కొన్ని శతకాలను వారి రచయితలను పరిచయం చేయండి. ఏవేని రెండు శతకపద్యాలను రాసి, వాటి భావాన్ని విపులీకరించండి. ఆధునిక కాలంలో శతక పద్యాల ప్రాధాన్యతను విశ్లేషించండి.

లేక ( 1 సుభాషితాలు)

సమాచార సాంకేతిక రంగాల ప్రాధాన్యతను మీ మాటల్లో వివరించండి. ప్రస్తుత కాలంలో ఏయే రంగాల్లో వీటిని వినియోగిస్తున్నారో విశ్లేషిస్తూ, ప్రయోజనాలను మరియు దుష్ఫలితాలను సవివరంగా తెలియజేయండి. (25. సమాచార సాంకేతిక విజ్ఞానం)

**(Q5)** 'భారతదేశం వేదభూమి "–" లో కాస్సమస్తా : సుఖినో భవంతు" అని కోరుతుంది. భిన్నత్వంలో ఏకత్వాన్ని పాటిస్తుంది. – ఈ అంశాలను ఎలాగో వివరిస్తూ వ్యాసంగా రాయండి.

(4. భిన్నత్వంలో ఏకత్వం)

లేక

'ఎందుకుపారేస్తాను నాన్నా" పాఠంలో కవి–రచయత చెప్పిన మనోభావాల్ని, కథాశైలిని, కథా సందేశాన్ని విపులీకరిస్తూ అభ్యుదయసాహిత్యం ప్రయోజనాన్ని తెలపండి.

**III. ప్రాజెక్టపని : ఇవ్వబడిన రెండు ప్రాజెక్ట్‌ల్లో ఒక్కదాన్ని ఎంపిక చేసుకుని పూర్తి చేయండి.**

- ఈ ప్రాజెక్ట్‌కు 6 మార్కులు.
- అభ్యాసకులు 500 పదాలలో సమాధానం రాయాలి.

**(Q6)** పరవస్తు చిన్నయసూరి పంపచతంత్ర కథల గూర్చి వివరిస్తూ , వాటిలో ఏవేని రెండు కథలను సేకరించి రాయండి. ఆ కథల ద్వారా చిన్నయసూరి సమాజానికి అందించిన నీతిని తెలపండి.

లేక

"గిరిజనులు–సంస్కృతి" పాఠ్యాంశం ఆధారంగా ఈ క్రింది అంశాలను విపులీకరించండి. సేకరించిన వాటిని క్రమంలో రాయండి.

(1) గిరిజనులు , (2) సంస్కృతి , (3) సంప్రదాయం, (4) గిరిజనుల కళలు, (5) గిరిజనులు – వృత్తులు, (6) గిరిజనులు – వేషధారణ, (7) గిరిజనులు – సమస్యలు , (8) గిరిజనాభివృద్ధి – ప్రాధాన్యత.